


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

27 ఆదివారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## గ్రామస్థాయి నుంచి పార్టీ పునర్వైభవానికి కృషి చేయాలి

- సాగునీరు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- టీడీపీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు



**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలో పేతానికి ప్రతి ఒక్క కార్యకర్త నిరంతరం కృషి చేయాలని టీడీపీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణం లోని పార్టీ కార్యాలయం లో నిర్వహించిన నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. నియోజక వర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం లో పార్టీ దిమ్మెలకు రంగులు వేసి, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. త్వర లోనే అధిష్టానం ఆదేశాల మేరకు ఆరు మండలాల తో పాటు కోదాడ పట్టణం లో మరియు గ్రామ శాఖ కమిటీల ను నియమిస్తా మని వెల్లడించారు. అలాగే ఎండి పోతున్న పంటల కు ప్రభుత్వం వెంటనే సాగు నీరు అందించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ముందస్తు గానే ఏర్పాటు చేసి రైతుల ను ఆదు కోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతుల కు కొంత ఊరట నిచ్చాయని పేర్కొన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర మాజీ కార్యదర్శి బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, చాపల శ్రీను, కొల్లు సత్యనారాయణ, కోటిరెడ్డి, ముంద్రా రవి, వెంకయ్య, కొండల్, దుర్గారావు, వెంకటేశ్వర రావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి

- వేముల గోపీనాథ్



**శాలిగౌరారం-సెప్టెంబర్ 26 (సత్యనిష్ట):** కేంద్ర ఎన్నికల సంఘంలో ఏకపక్ష నిర్ణయాలతో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ అన్నారు. శనివారం వేముల గోపీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ముఖ్యమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా ఉన్న జ్ఞానేష్ కుమార్ ,ఇద్దరు ఎలక్షన్ కమిషనర్ కాదని ఏకపక్ష నిర్ణయాలతో ఒక పార్టీకి ఏజెంట్ గా మారారని ఆరోపించారు.ఆయన ఏకపక్ష నిర్ణయాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సర్ పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓటర్ల తొలగింపుపై తీవ్ర అభ్యంతరాలు వచ్చాయన్నారు. ఇవి ఏమి పట్టించుకోకుండా ముందుకు పోవడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు.ఫారం 6 మార్పులు ఓటర్ల జాబితా డేటా కేంద్రీకరణపై ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లు 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసిన ఏకపక్షంగా నిర్ణయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల వ్యవస్థపైన చిత్తశుద్ధి ఉంటే జ్ఞానేష్ కుమార్ ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఓటును కాపాడవలసిన బాధ్యత ఉందని ఓటర్లంతా అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా కీలకమన్నారు. అలాంటి ఓటును అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలన్నారు.

## జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన నడిగూడెం కళాశాల విద్యార్థులు




**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** వరల్డ్ టూరిజం డే ను పురస్క రించు కొని శని వారం కలెక్టరేట్లో నిర్వ హించిన జిల్లా స్థాయి పోటీ ల్లో డాక్యుమెంటరీ విభాగం లో నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన ఉమా మహేశ్వరి రూపొందించిన ఉండ్రుగొండ గిరి దుర్గం పై ప్రదర్శించిన డాక్యుమెంటరీ ఉత్తమ డాక్యుమెంటరీ గా జిల్లా లో ప్రథమ బహుమతి కి ఎంపికైంది. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా ఇంటర్, సులోచన రాణి చేతుల మీదు గా కళాశాల విద్యార్థులు ఉమా మహేశ్వరి ,మానస గైడ్ లెక్చరర్ కొల్లు శ్రీనివాసు బహుమతి ని అందుకున్నారు. జిల్లా స్థాయి లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థుల ను కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## రెండు జిల్లాలు కలిపే లింకు రోడ్డుకు నిధులు మంజూరు చేయండి



**కోదాడ-సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** 65వ జాతీయ రహదారి ఆకు పాముల నుండి 9 గ్రామాలను అను సంధానం చేసే లింకు రోడ్డు వయా కోదండ రామాపురం, తెల్లబల్లి, ఈకే పేట, రామాపురం, చాకిరాల, శ్రీరంగాపురం, సిరిపురం, మీదుగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, ఈశ్వర మాదారం, నాయకుని గూడెం కు అను సంధానం చేసే లింకు రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం మాజీ సర్పంచ్ పసుపులేటి జనార్ధన్ కోరారు లింకు రోడ్డు సదుపాయం లేక రైతులు గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడు తున్నందున వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి నీ,మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ని కోరారు.

## మర్రిగూడలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



- సామాజిక న్యాయం కోసం ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

**మర్రిగూడ- సత్యనిష్ఠ**

మర్రిగూడ మండలం కేంద్రంలో లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె ధైర్యంగా పోరాడి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం నాయకులు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ సిపిఎం పార్టీ నాయకులు మరియు వెంకటంపేట బాలయ్య, పగడాల లింగయ్య, యాదయ్య, రాందాస్ శ్రీనివాస్, పందుల రాములు గౌడ్, పాతులోత్ రాజేంద్ర నాయక్, పిట్టల శ్రీనివాస్ , మాస శేఖర్, పగడాల రఘు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.



# వేపల సింగారం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

### గ్రామ సర్పంచ్ చక్కర జయమ్మ వీరారెడ్డి

**హుజూర్నగర్ -సెప్టెంబర్ 26( సత్యనిష్ట)**




వేపల సింగారం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ చక్కర జయమ్మ వీరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చక్కెర వీరారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామానికి 278 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవిని, అందులో 240 మంది గృహప్రవేశాలు చేసుకున్నారని అన్నారు. వేపల సింగారం గ్రామ అభివృద్ధికి రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారు అని అన్నారు. తమ గ్రామానికి వంద వరకు ఆసరాపెన్షన్లు ఇంకా వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామంలో 90 శాతం మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్ఎస్పి కెనాల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన జరిగిందని అన్నారు.తమ గ్రామంలో ప్రజలకు ఆయన ఈ సందర్భంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం మని అంగన్వాడి సూపర్వైజర్ సరిత అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రం లోని అంగన్వాడీ 3వ సెంటర్ నందు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతి రోజు పాలు గుడ్డు ఆకు కూరలు మంచి ఆహారం తీసు కోవాలని, మంచి ఆహారం తీసు కోవడం వలన ఆరోగ్య వంత మైన పండంటి బిడ్డ కు జన్మనిస్తారని తెలిపారు. తల్లులు అంగని వాడి కేంద్రం ద్వారా అందించే ఫుడ్ ను ప్రతి రోజు తీసు కోవాలని కోరారు, అంగన్వాడి కేంద్రం లో పిల్లల కు ఆట పాటల తో పాటు ప్రీ స్కూల్ విద్య ను అందిస్తూ ఉన్నారని తెలిపారు. అనంతరం పోషకా ఆహారం పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు సవిత, కొండలమ్మా, స్వర్ణ కుమారి, శకుంతల, కవిత, ఆశా కార్యకర్తలు సునీత, లక్ష్మి, తల్లులు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమాలకు ఊపిరి ఎస్టియు..

- **80 వసంతాల వేడుకలకు ఉపాధ్యాయులు తరలి రావాలి**
- **ఓరుగంటి నాగేశ్వరరావు**




**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార మే ధ్యేయంగా సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఎస్టియు 80 వసంతాల వేడుకల పోస్టర్ను కోదాడ పీఎం శ్రీ బాయ్స్ హైస్కూల్లో శనివారం సంఘ నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు మాట్లాడు తూ స్వాతంత్ర్యం రాక ముందే 1946 లోనే ఆవిర్భవించి, ఎందరో మహనీయుల కు వేదిక గా నిలిచిన ఎస్టియు ఉపాధ్యాయుల అందరికీ మాతృ సంఘం లాంటి దన్నారు. ఈ నెల 27న నాగోల్ లో జరిగే వేడుకల కు సూర్యాపేట జిల్లా నుంచి ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తేజవత్ భాస్కర్, భూక్య చందూలాల్, అదనపు ప్రధాన కార్యదర్శి బి.ఆర్.సి. రెడ్డి, ఉపాధ్యక్షులు సింగిరి కొండ ఉపేందర్, కంచుగంటి వెంకటేశ్వర్లు, మండలాల నాయకులు సురగాని లింగయ్య, జి. సుదర్శన్, మందా పుల్లయ్య, చౌడిశెట్టి శ్రీను, వి. చంద్రశేఖర్, ముదిగొండ సురేష్, నాగిరెడ్డి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విద్య పై విద్యార్థులు అవగాహన పెంపొందించు కోవాలి




**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** న్యాయ విద్య పై విద్యార్థులు అవగాహన పెంపొందించు కోవాలని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం విద్యార్థులు శనివారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు న్యాయ విద్య అభ్య సించేందుకు పలు విశ్వ విద్యాలయాలు అందు బాటు లో ఉన్నాయని ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష రాసి విద్యార్థులు న్యాయ విద్యను ఆభ్యసించ వచ్చని పేర్కొన్నారు. ఈ యొక్క అవగాహన సదస్సు లో న్యాయ కళాశాల విద్యార్థులు నైనిక, సుమేధ, శ్రేయంషి పాల్గొని విద్యార్థుల కు అవగాహన కల్పించారు. సమావేశం లో కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ్ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు

# శ్రీరామ్ తాళ్లూరి జన్మదిన వేడుకలు



**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ట)** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తల్లూరి జన్మదినం సందర్భంగా ఈ రోజు ఉదయం కోదాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోగులకు ఫ్రూట్స్ మరియు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు పసుపు లేటి రామారావు, మోలుగురి సైదులు, నీలం రాజేష్,రాయల సతీష్, పి.మహేష్ చంద్ర, షేక్ సత్తార్, సాధినేని వెంకన్న, జల్లా జనార్ధన్, వెంకట చారి, జన సైనికులు మరియు అభిమానులు పాల్గొని విజయవంతం చేసినారు.

# నల్ల బండ గూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాను

### గ్రామ సర్పంచ్ గోపి

**కోదాడ-సెప్టెంబర్ 26( సత్యనిష్ట)**




నల్ల బండగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నానని ఆ గ్రామ సర్పంచ్ గోపి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాలు అందుబాటులో ఉండి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాల అమలు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతిరోజు గ్రామంలోమురికి కాల్వలను శుభ్రం చేస్తున్నామని అన్నారు.గ్రామంలో వినాయక చవితి పండుగ కూడా ఘనంగా నిర్వహించామని అన్నారు.

# బీక్యతండా గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నాము

### గ్రామ సర్పంచ్ బానోతు ఝాన్సీ బాలాజీ




**కోదాడ-సెప్టెంబర్ 26 (సత్యనిష్ట):**బిక్యతండా గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ బానోతు ఝాన్సీ బాలాజీ అన్నారు.ఈ సందర్భంగా బానోతు ఝాన్సీ బాలాజీ మాట్లాడుతూ తమ గ్రామం కోదాడ మండలం , సూర్యాపేట జిల్లాలో ఉందని అన్నారు. తమ గ్రామ అభివృద్ధికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సహకారంతో గ్రామంలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తమ గ్రామానికి 17 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవని అన్నారు. తమ గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని అన్నారు. గణపవరం స్టేజి నుండి రోడ్లు వేయించడానికి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి హామీ ఇచ్చారని అన్నారు.

# ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న జీడిమెట్ల రవీందర్‌కు ఘన సన్మానం



**నల్లగొండ- సెప్టెంబర్ 26 ( సత్య నిష్ఠ)** ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నల్లగొండ శనివారం జరిగిన సదస్సులో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి జి. హిమ బిందు చేతుల మీదుగా పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో పర్యావరణ చైతన్యం కోసం కృషి చేస్తున్న ఇండియన్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ ఫోరశీ వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రవీందర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న సేవలను ప్రశంసించారు. జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. చెట్ల పెంపకం, నీటి వనరుల సంరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "ప్రకృతి పరిరక్షణే.. ఆరోగ్య రక్షణ. పర్యావరణాన్ని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలం" అని రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ సమన్వయకర్త చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక చైర్మన్ శ్యామల నాగసేనారెడ్డి, వై అశోక్ రెడ్డి ఆర్డిఓ నల్లగొండ నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి, సిడిపిఓ చంద్రకళ, పాల్ రెడ్డి ఫౌండేషన్ పల్ రెడ్డి రామ్ రెడ్డి, కట్కూరి విష్ణు రెడ్డి నవ యువ ఫౌండేషన్ చైర్మన్ వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన విద్యాధికారిణి సులోచన రాణి



**కోదాడ-సెప్టెంబర్ 26 (సత్యనిష్ఠ)**ఐతెలంగాణ ఇంటర్మీడియట్ రాజనీతి శాస్త్రం మొదటి సంవత్సరంలో మారిన సిలబస్ కు అను గుణంగా విద్యార్థులకు ఉప యుక్తంగా ఉండేలా తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విశ్రాంత కంట్రోలర్ అఫ్ ఎగ్జామినర్ భాస్కర్ రెడ్డి, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు వి కొండల్ మార్గ దర్శకత్వం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను సూర్యా పేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి సులోచన రాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, డాక్టర్ జాన్ పాషా, చీకూరి కృష్ణ, అంజయ్య, నాగేశ్వర రావు, తేజ సాంబశివ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండలో న్యాయ విజ్ఞాన సదస్సు

- **విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించిన జడ్జి శ్యామ్‌సుందర్**



**సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి**

మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం వెలిదండ గ్రామం లో గల్స్గానూ, వీరూ పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సు గ్గానూ వెలిదండ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. కనకయ్య అధ్యక్షతన నిర్వహించరు ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తమకు తెలిసిన వ్యక్తులు, తెలియని వ్యక్తులు ఎవరైనా తమతో అనుచితంగా ప్రవర్తించిన విషయాన్ని తప్పనిసరిగా తల్లిదండ్రులకు లేదా పెద్దలకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, పోక్సో చట్టం (గూజూగా చాష్) తో పాటు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలిదండ గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య, గరిడేపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ గౌడ్, మేకల నాగేశ్వరరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ చనగాని మహేష్, ములకలపల్లి నాగరాజు, చనగాని రాములు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చంద్రయ్య, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సీవీ రావు, జంగం నాగరాజుతో పాటు ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వెలిదండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు యాదగిరిగుట్టకు భారీగా తరలిరావాలి

- **తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు. రమేష్**



**కోదాడ - సెప్టెంబర్ 26 (సత్యనిష్ఠ)** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం స్థాపించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న యాదగిరి గుట్ట లో నిర్వహించ నున్న ఉద్యమ కారుల సమావేశాన్ని విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు. రమేష్ ఇరువురు కోరారు. శనివారం కోదాడ పట్టణం లో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు మరియు సంక్షేమం కొరకు కేకే కమిటీ ని నియమించి నందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమ కారుల కు ఇచ్చిన హామీలను, వారి సంక్షేమ పథకాల ను ప్రభుత్వం త్వరిత గతిన అమలు చేసి ఆదు కోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు ఉద్యమ కారుల కు 20 శాతం టికెట్లు కేటాయించి ప్రోత్సహించాలని, సూర్యాపేట జిల్లా నుంచి సుమారు 1000 మంది కి పైగా ఉద్యమ కారులు యాదగిరి గుట్ట సభకు తరలి రావాలని పిలుపు నిచ్చారు.

## ధిక్కార స్వరానికి మారుపేరు చాకలి ఐలమ్మ

- **ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో బీసీని సీఎంగా చేయాలి**
- **ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఘనంగా జయంతి వేడుకలు**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్- సెప్టెంబర్ 26 (సత్యనిష్ఠ):** వెట్టి చాకిరి,బానిస బతుకులకు వ్యతిరేకంగా రజాకార్ల మరియు విస్నూర్ దేశ్ ముఖుల ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చూపిన తెగువ భావితరాలకు ఆదర్శమన్నారు. ఆ రోజుల్లో ఖాసీం రజ్వీ నాయకత్వంలో దొరలు, విస్నూర్ దేశ్ ముఖులు చేసే ఆగడాలకు అంతు లేకుండా పోయిందని పేద ప్రజల ధన మానప్రాణాలను దోచుకుంటూ దుర్మార్గంగా వ్యవహరించే వారిని దొరల చేస్తున్న దాష్టీకానికి ఎదురు తిరిగి నిలబడి పోరాడిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బీసీలు పెద్ద ఎత్తున ఉద్యమించి తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రిగా చేయాలని సామాజిక తెలంగాణ సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నామా సైదులు, గోదా రవి శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.